# తెలంగాణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) క్రింద ఉపాధి కల్పనా స్థితి



ఏప్రిల్ - సెప్టెంబర్ 2023

# ఈ నివేదిక గురించి

ఈ నివేదిక తెలంగాణలో ఏప్రిల్-సెప్టెంబర్[1] 2023 లో ఎంజీఎన్ఆర్ఈజీఏ క్రింద ఉపాధి కల్పించిన సమాచారాన్ని సంకలనం చేసేం. ప్రస్తుత సంవత్సర ఉపాధి కల్పన సమాచారాన్ని మునుపటి రెండు ఆర్థిక సంవత్సరాలతో పోల్చి చూసేం. నివేదిక కోసం https://nrega.nic.in/ నుండి అక్టోబరు 6వ తేదీ సమాచారాన్ని డౌన్లోడ్ చేసి  వాడుకున్నాం. తెలంగాణలో ఎంజీఎన్ఆర్ఈజీఏ ప్రస్తుత అమలు స్థితి గురించి పౌరులకు, పౌర సమాజానికి సమాచారం అందించడానికి ఈ ప్రయత్నం.



[1] ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు

# 1. ముఖ్య గణాంకాలు

క్రింది పట్టికలో జాతీయ స్థాయితో పోల్చితే ఏప్రిల్-సెప్టెంబర్ 2023 లో తెలంగాణ స్థితికి సంబంధించి  కొన్ని ముఖ్యమైన గణాంకాలను క్రింద చూడవచ్చు.

పట్టిక 1: జాతీయ వర్సెస్ తెలంగాణ స్థితి -కీలకమైన ఎంజీఎన్ఆర్ఈజీఏ గణాంకాలు

| సి .నెం. | మెట్రిక్ | దేశం | తెలంగాణ | తెలంగాణ నిష్పత్తి |
|---|---|---|---|---|
| 1 | జిల్లాల మొత్తం సంఖ్య | 740 | 32 | - |
| 2 | మండలాల మొత్తం సంఖ్య(బ్లాక్‌లు) | 7,172 | 540 | - |
| 3 | మొత్తం పంచాయతీల సంఖ్య | 2,69,553 | 12,771 | - |
| 4 | జారీ చేయబడిన జాబ్ కార్డులు[2] (6 అక్టోబర్ 2023 నాటికి లక్షలలో) | 1,466 | 52.92 | 3.60% |
| 5 | క్రియాశీల జాబ్ కార్డ్‌లు[3] (6 అక్టోబర్ 2023 నాటికి లక్షలలో) | 972 | 35.28 | 3.60% |
| 6 | క్రియాశీల కార్మికులు[4] (6 అక్టోబర్ 2023 నాటికి లక్షలలో) | 1,433 | 60.77 | 4.20% |
| 7 | ఏప్రిల్-సెప్టెంబర్ 23-24 లో కల్పించిన ఉపాధి హామీ పని దినాలు (లక్షలలో) | 188.02 | 8.14 | 4.30% |
| 8 | ఏప్రిల్-సెప్టెంబర్ 23-24 లో పనిచేసిన మొత్తం కుటుంబాలు (లక్షలలో ) | 1326.45 | 53.71 | - |
| 9 | ఏప్రిల్-సెప్టెంబర్ 23-24 లో ఉపాధి హామీ లో పని చేసిన వ్యక్తిగత/విభిన్న కుటుంబాలు | 489 | 21.68 | - |
| 10 | ఒక్కో కుటుంబానికి సగటు పని దినాలు | 38.43 | 37.56 | - |
| 11 | 100 రోజుల వేతన ఉపాధి పూర్తి చేసిన కుటుంబాలు (లక్షలలో) | 6.79 | 0.14 | - |
| 12 | ఒక వ్యక్తికి రోజుకు సగటు వేతన రేటు | 237.65 | 179.24 | - |
| 13 | 6 అక్టోబర్ 2023 నాటికి కార్మికులకు లభించిన వేతనాలు(కోట్ల రూపాయలలో) | 44678.2 | 1459 | - |

[2] కుటుంబాల స్థాయిలో ప్రభుత్వం జారీ చేసిన అధీకృత పత్రం. ఎంజీఎన్ఆర్ఈజీఏ భాగస్వామ్యానికి కీలకం.
[3] గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో కనీసం ఒక రోజు ఎంజీఎన్ఆర్ఈజీఏ ఉపాధిలో నిమగ్నమై ఉన్న కనీసం ఒక కార్మికుని రికార్డు కలిగిన జాబ్ కార్డ్
[4] గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో కనీసం ఒక రోజు ఎంజీఎన్ఆర్ఈజీఏ ఉపాధిలో నిమగ్నమై ఉన్న కార్మికుడు.

# 2. రాష్ట్ర స్థాయిలో ఉపాధి

## 2.1 ఉపాధి హామీలో పాల్గొన్న కుటుంబాలు-ఒక విశ్లేషణ:

పట్టిక 2: జాబ్ కార్డ్ జారీ, క్రియాశీలక భాగస్వామ్యం-తులనాత్మక విశ్లేషణ: ఏప్రిల్-సెప్టెంబర్ 2023-24 vs ఏప్రిల్-సెప్టెంబర్ 2022-23

| | తెలంగాణ | | | భారతదేశం | | |
|---|---|---|---|---|---|---|
| | 6 అక్టోబర్ 2023 నాటికి | 6 అక్టోబర్ 2022[5] నాటికి | తగ్గుదల (%) | 6 అక్టోబర్ 2023 నాటికి | 6 అక్టోబర్ 2022 నాటికి | తగ్గుదల (%) |
| జారీ చేసిన జాబ్‌కార్డులు (లక్షలలో) | 52.92 | 57.5 | 8 | 1466 | 1671 | 12.3 |
| క్రియాశీలక జాబ్ కార్డ్లు (లక్షలలో) | 35.28 | 37.3 | 5.4 | 972 | 1016 | 4.3 |
| క్రియాశీల కార్మికులు (లక్షలలో) | 60.77 | 67.3 | 9.7 | 1433 | 1549 | 7.5 |

2023-24 ఆర్థిక సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) క్రింద ఉపాధి కల్పనా దృశ్యం జాతీయ స్థాయిలోనూ, ముఖ్యంగా తెలంగాణలో గతంతో పోల్చితే గుర్తించదగిన స్థాయిలో క్షీణత నమోదయ్యింది. అక్టోబర్ 6, 2023 నాటికి, జారీ చేయబడిన జాబ్‌కార్డ్ల సంఖ్య 8.0% తగ్గింది. తెలంగాణలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 57.5 లక్షల ఉన్న జాబ్‌కార్డ్ల సంఖ్య ప్రస్తుత ఏడాది 52.92కు పడిపోయింది. ఐతే జారీ చేసిన జాబ్‌కార్డుల సంఖ్యలో క్షీణత జాతీయ స్థాయిలో 12.3% గా ఉండగా తెలంగాణాలో కాస్త మెరుగ్గా 8 శాతంగా ఉంది. అయితే, క్రియాశీలక జాబ్‌కార్డ్ల సంఖ్య తెలంగాణలో మునుపటి సంవత్సరంతో పోల్చగా 5.4% తగ్గగా జాతీయ స్థాయిలో ఈ తగ్గుదల 4.3% మాత్రమే. ఇంకా, ప్రోగ్రామ్‌లో క్రియాశీల కార్మికుల సంఖ్య తెలంగాణలో 9.7% గణనీయమైన క్షీణత కనిపిస్తుంది. అయితే జాతీయంగా ఈ క్షీణత 7.5%. ఈ గణాంకాలు ఎంజీఎన్ఆర్ఈజీఏ లో పాల్గొంటున్న వర్క్‌ఫోర్స్‌లో గణనీయమైన సంకోచాన్ని సూచిస్తున్నాయి. ఈ క్షీణతకు దోహదపడిన కారకాలను గుర్తించడానికి గ్రామీణ కుటుంబాల భాగస్వామ్యాన్ని పునరుజ్జీవింప జేయడానికి వ్యూహాలను రూపొందించడానికి సమగ్ర విశ్లేషణ అవసరం ఎంతైనా ఉంది.

### 2.1.1 వర్కర్ తొలగింపులు

2022-23 ఆర్థిక సంవత్సరంలో, దేశవ్యాప్తంగా జాబ్‌కార్డుల నుండి గణనీయమైన సంఖ్యలో కార్మికులు తొలగించబడ్డారు. లోక్‌సభలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతిస్పందన ప్రకారం, 2022-23 లో కార్మికుల తొలగింపుల సంఖ్య 5.2 కోట్లు. అదే సమయంలో తెలంగాణలో దాదాపు 17.3[6] లక్షల మంది కార్మికులు తొలగించబడ్డారు. ఈ తొలగింపులు సక్రమంగా జరగనట్లు పలు మీడియా కథనాలు వచ్చిన సందర్భంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బాధిత కార్మికులను తిరిగి చేర్చుకోవడానికి రాష్ట్రం దిద్దుబాటు చర్యలను అమలు చేస్తుందని ఆశిస్తాం. కానీ ఈ ఆరు నెలలలో ఉపాధి హామీలో జోడించిన కార్మికుల సంఖ్యా, తొలగించబడిన కార్మికుల సంఖ్యా సాపేక్షంగా మారలేదు కాబట్టి, గణనీయమైన మార్పు జరగలేదని తెలుస్తుంది. ఏప్రిల్ నుండి సెప్టెంబరు 2023-24 వరకు, కార్యక్రమంలో ఉపాధి హామీలో 1,34,487 మంది కార్మికులు జోడించిన ఈ ఆరు నెలల్లో 1,20,281 మంది కార్మికులను తొలగించడం వల్ల కేవలం 14,206 మంది కార్మికులు (0.1%) నికరంగా పెరిగారు. దీనితో గత సంవత్సరంలో తొలగించబడిన కార్మికులలో నిజమైన కార్మికులందరి భవితవ్యం చిక్కుల్లో ఉందని తెలుస్తుంది. (జిల్లా స్థాయి తొలగింపుల సమాచారం కోసం దయచేసి అనుబంధం 2 ని చూడండి).

[5] http://libtech.in/wp-content/uploads/2022/10/TS-MGNREGA-Tracker-April-to-Sept-2022_Tel_v1.pdf

[6] 2022-23 ఆర్థిక సంవత్సరంలో, 17.3 లక్షల మంది కార్మికుల తొలగింపు జరిగింది, అదే సమయంలో 1.8 లక్షల మంది కార్మికులు చేరడం జరిగింది.

## 2.2 ఉపాధి కల్పనలో ధోరణులు

17.9% మునుపటి సంవత్సరం మొదటి ఆరు నెలలతో పోల్చితే 2023-24 లో పని దినాలలో తగ్గుదల.

నిజానికి, ఎంజీఎన్ఆర్ఈజీఏ లో ఉపాధి కల్పన- బడ్జెట్ కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వ కఠినమైన నియంత్రణ, రాష్ట్రాల రాజకీయ సంకల్పం-పరిపాలనా సామర్థ్యాలలో కీలక పాత్ర పోషిస్తాయి. ఉపాధి హామీ పనితీరును మూల్యాంకనం చేయడంలో ఉపాధి పొందిన కుటుంబాల సంఖ్య, దుర్బలమైన కుటుంబాల భాగస్వామ్యం, సగటు పని దినాలు, 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల సంఖ్య వంటి కొలమానాలను పరిగణనలోకి తీసుకున్నాం.

### తెలంగాణ ఎంజీఎన్ఆర్ఈజీఏ పనితీరు ( ఏప్రిల్- సెప్టెంబర్ 2023-24):

- **పని దినాల క్షీణత:** తెలంగాణలోని ఎంజీఎన్ఆర్ఈజీఏ కార్మికులు 8.14 కోట్ల పని దినాలు నమోదు కాగా, మునుపటి సంవత్సరం 9.92 కోట్ల పని దినాలు నమోదు అయ్యాయి. అంటే క్షీణత 17.9%. ఏప్రిల్ సెప్టెంబర్ 2021-22 లో 11.52 కోట్ల పని దినాలతో పోల్చినపుడు 29.3% తగ్గుదల కనిపిస్తుంది.

### జాతీయ స్థాయి పరిస్థితి:

- **దేశవ్యాప్త పోకడలు:**జాతీయ స్థాయిలో, 2022-23లో ఇదే కాలంతో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పొందిన కుటుంబాల సంఖ్యలో 15.9% పెరుగుదల ఉంది.

- **పని దినాల పెరుగుదల:** జాతీయంగా, 2022-23తో పోల్చితే, పని దినాలలో 13.5% పెరుగుదల ఉంది.

  జాతీయ స్థాయిలో పని దినాల కల్పన గత సంవత్సరంతో పోల్చితే పెరుగుదల నమోదు ఐనా తెలంగాణాలో మాత్రం పని దినాలు తగ్గడం గమనార్హం. ఈ పరిస్థితి మార్పుకు చర్యలు తీసుకోవడం అవసరం.


పట్టిక 3:ఉపాధి పోకడలు- జాతీయ స్థాయి

| | | ఏప్రిల్-సెప్టెంబర్ 21-22 (లక్షల్లో) | ఏప్రిల్-సెప్టెంబర్ 22-23 (లక్షల్లో) | ఏప్రిల్-సెప్టెంబర్ 23-24 (లక్షల్లో) | పెరుగుదల (%) ఏప్రిల్-సెప్టెంబర్ 21-22 & ఏప్రిల్-సెప్టెంబర్ 23-24 | పెరుగుదల (%) ఏప్రిల్-సెప్టెంబర్ 22-23 & ఏప్రిల్-సెప్టెంబర్ 23-24 |
|---|---|---|---|---|---|---|
| భారతదేశం | పని చేసిన కుటుంబాలు | 1415.96 | 1144.16 | 1326.45 | -6.3 | 15.9 |
| | పని దినాల కల్పన | 21003.22 | 16572.17 | 18802.55 | -10.5 | 13.5 |

[7] పెరుగుదల (%) ఏప్రిల్-సెప్టెంబర్ 21-22 & ఏప్రిల్-సెప్టెంబర్ 23-24 = (((ఏప్రిల్-సెప్టెంబర్ 23-24) - (ఏప్రిల్-సెప్టెంబర్ 21-22))/(ఏప్రిల్-సెప్టెంబర్ 21-22))*100

[8] పెరుగుదల (%) ఏప్రిల్-సెప్టెంబర్ 22-23 & ఏప్రిల్-సెప్టెంబర్ 23-24 = ((((ఏప్రిల్-సెప్టెంబర్ 23-24) - (ఏప్రిల్-సెప్టెంబర్ 22-23))/(ఏప్రిల్-సెప్టెంబర్ 22-23))*100


## Number of Households Worked and Persondays Generated in the last three years




చిత్రం 1: రాష్ట్ర స్థాయిలో ఉపాధి పోకడలు ( ఏప్రిల్ - సెప్టెంబరు వార్షిక పోలిక). గ్రాఫ్ లో స్కేల్ అనుసరించలేదు, దయచేసి గమనించండి.

## 2.3 జిల్లా స్థాయిలో ఉపాధి ధోరణులు

ఏప్రిల్-సెప్టెంబర్ 2022-23తో పోల్చితే, 2023-24లో కేవలం మూడు జిల్లాలు (జగిత్యాల్, నల్గొండ, సంగారెడ్డి) మాత్రమే పని దినాలు పెరిగాయి, మిగిలిన 29 జిల్లాలు మాత్రం క్షీణతను చవిచూశాయి. చిత్రం 2 జిల్లాల వారీగా ట్రెండ్‌లను వివరిస్తుంది.
ములుగు (51.2%), మేడ్చల్ (51.1%), కామారెడ్డి (47.5%)లో అత్యధిక క్షీణత కనిపించగా, సంగారెడ్డి (14.4%) అత్యధిక పెరుగుదలను చవిచూసింది.




చిత్రం 2: ఏప్రిల్-సెప్టెంబర్ 2023-24 మరియు ఏప్రిల్-సెప్టెంబర్ 2022-23 జిల్లాల వారీగా పని దినాల పోలిక

## 2.4 ఉపాధి హామీలో వివిధ వర్గాల భాగస్వామ్యం

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రాష్ట్ర స్థాయిలో ఎంజీఎన్ఆర్ఈజీఏ భాగస్వామ్యం తగ్గినదానికి అనుగుణంగా, ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాల పని దినాలు కూడా ఇదే తరహాలో కనిపిస్తున్నాయి. 'ఇతరుల' సమూహంలో అత్యధిక పని దినాల తగ్గింపు రేటు (18.9%) కాగా, తర్వాత ఎస్టీ సమూహం (16.6%), ఎస్సీ సమూహం (16.5%) ఉన్నాయి.
పట్టిక 4 లో గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఒకే సమయ వ్యవధిలో మూడు కేటగిరీల పని దినాలు, తగ్గుదల శాతాల్ని చూడవచ్చు.

పట్టిక 4: SC, ST, ఇతర కేటగిరీలలో ఉపాధి కల్పనలో ధోరణులు

| కార్మికుల సమూహం | పని దినాలు (లక్షలలో) | | తగ్గుదల( %) |
|---|---|---|---|
| | ఏప్రిల్-సెప్టెంబర్ 2023-24 | ఏప్రిల్-సెప్టెంబర్ 2022-23 | |
| ఎస్సీ | 176.93 | 211.81 | 16.5 |
| ఎస్టీ | 170.64 | 204.54 | 16.6 |
| ఇతరులు | 466.79 | 575.63 | 18.9 |
| మొత్తం | 814.36 | 991.98 | 17.9 |

2023-24 ఆర్థిక సంవత్సరంలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) కింద నమోదు ఐన పని దినాల డేటా చూస్తే వివిధ సామజిక వర్గాల భాగస్వామ్యంలో గుర్తించదగిన మార్పులు కనిపిస్తాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో, షెడ్యూల్డ్ కులాల (SC) కార్మికులు 176.93 లక్షల పని దినాల పని చేయగా, మునుపటి సంవత్సరంతో పోలిస్తే 16.5% తగ్గినట్లు కనిపిస్తుంది. అదేవిధంగా, షెడ్యూల్డ్ తెగ (ST) కార్మికుల పని దినాలలో 16.6% తగ్గుదలతో 170.64 లక్షల పనిదినాల పని చేయగా 'ఇతరులు' అని లేబుల్ చేయబడిన వర్గం 466.79 లక్షల పని దినాలతో 18.9% తగ్గుదల నమోదు అయ్యింది. ఈ గణాంకాలు వివిధ జనాభా సమూహాలలో ఎంజీఎన్ఆర్ఈజీఏ భాగస్వామ్యంలో విస్తృతమైన క్షీణతను సూచిస్తున్నాయి, పని దినాలలో ఈ గుర్తించదగిన తగ్గుదలకు దోహదపడే కారకాలను నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

# 3. ముగింపు:

ముగింపులో, 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) అమలు విశ్లేషణ కీలక సూచికలలో గణనీయమైన క్షీణతకు సంబంధించిన ధోరణిని వెల్లడిస్తుంది. జారీ చేసిన జాబ్ కార్డ్ల సంఖ్యలో 8.0%, క్రియాశీల జాబ్ కార్డ్లలో 5.4%, క్రియాశీల కార్మికులలో 9.7% క్షీణత కార్యక్రమం ఎదుర్కొంటున్న సవాళ్లను నొక్కి చెబుతున్నాయి. జాతీయ స్థాయిలో, ముఖ్యంగా తెలంగాణలో ఎంజీఎన్ఆర్ఈజీఏ వర్క్ఫోర్స్లో ఈ సంకోచం తక్షణమే శ్రద్ధ చూపాల్సిన అంశం.
అలానే నివేదిక ఒక ముఖ్యమైన విషయాన్ని హైలైట్ చేస్తుంది. 2022-23లో అదే కాలంతో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో పని దినాలలో 17.9% తగ్గుదల, 2021-22తో పోల్చినప్పుడు దాదాపు 29.3% తగ్గుదలని సూచిస్తుంది. జిల్లా స్థాయి విశ్లేషణ సవాళ్లను మరింత వివరిస్తుంది, మెజారిటీ జిల్లాలు పని దినాలలో ముఖ్యంగా ములుగు, మేడ్చల్ మరియు కామారెడ్డిలో నష్టాన్ని చవిచూస్తున్నాయి.
వివిధ వర్గాల కార్మికుల భాగస్వామ్యం పరిశీలిస్తే స్థిరమైన క్షీణత కనిపిస్తుంది, వివిధ సామాజిక వర్గాలలో పని దినాల తగ్గింపు కనిపిస్తుంది. వివిధ జనాభా సమూహాలలో పని దినాలలో క్షీణతకు దోహదపడుతున్న కారకాల లోతైన పరిశీలన అవసరాన్ని నొక్కి చెబుతుంది.
సారాంశంలో, ఈ నివేదిక తెలంగాణలో ఎంజీఎన్ఆర్ఈజీఏ కార్యక్రమం ఎదుర్కొంటున్న బహుముఖ సవాళ్లను ప్రస్తావిస్తుంది. ఉపాధి సూచికలలో క్షీణత వ్యూహాత్మక జోక్యాల ప్రాముఖ్యతను, ప్రోగ్రామ్ను పునరుజ్జీవింపజేయడానికి సమగ్ర విధానాన్ని నొక్కి చెబుతుంది. నివేదిక మునుపటి ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన సంఖ్యలో కార్మికులు జాబ్ కార్డ్ల నుండి తొలగించిన పరిస్థితి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పునరుద్ధరణకు దిద్దుబాటు చర్యలు అవసరాన్ని వక్కాణిస్తుంది.

అనుబంధం 1:

| క్రమసంఖ్య | జిల్లా పేరు | ఎస్సీ పని దినాలు(ఏప్రిల్ - సెప్టెంబర్) | | ఎస్టీ పని దినాలు(ఏప్రిల్ - సెప్టెంబర్) | | ఇతరుల పని దినాలు(ఏప్రిల్ - సెప్టెంబర్) | | మొత్తం పని దినాలు(ఏప్రిల్ - సెప్టెంబర్) | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 2023-24 | 2022-23 | 2023-24 | 2022-23 | 2023-24 | 2022-23 | 2023-24 | 2022-23 |
| 1 | ఆదిలాబాద్ | 481561 | 510646 | 1507759 | 1368570 | 884080 | 1065239 | 2873400 | 2944455 |
| 2 | భద్రాద్రి కొత్తగూడెం | 355417 | 470463 | 2089689 | 2496769 | 990919 | 1213514 | 3436025 | 4180746 |
| 3 | హనుమకొండ | 363583 | 385019 | 48245 | 37203 | 1035861 | 1073470 | 1447689 | 1495692 |
| 4 | జగిత్యాల | 606036 | 596632 | 155358 | 143934 | 1630969 | 1553017 | 2392363 | 2293583 |
| 5 | జనగాం | 378680 | 555277 | 428705 | 642361 | 1166862 | 1621379 | 1974247 | 2819017 |
| 6 | జయశంకర్ భూపాలపల్లి | 401404 | 675196 | 246966 | 355388 | 956508 | 1698544 | 1604878 | 2729128 |
| 7 | జోగులాంబ గద్వాల్ | 411848 | 560431 | 18557 | 34500 | 1229801 | 1747591 | 1660206 | 2342522 |
| 8 | కామారెడ్డి | 439529 | 726853 | 368351 | 718958 | 1255764 | 2487883 | 2063644 | 3933694 |
| 9 | కరీంనగర్ | 443243 | 605858 | 9939 | 14955 | 1044118 | 1489324 | 1497300 | 2110137 |
| 10 | ఖమ్మం | 871586 | 1222785 | 939331 | 1167945 | 1835716 | 2627382 | 3646633 | 5018112 |
| 11 | కుమ్రం భీమ్ (ఆసిఫాబాద్) | 417019 | 494416 | 840621 | 872053 | 1200113 | 1347195 | 2457753 | 2713664 |
| 12 | మహబూబాబాద్ | 432770 | 516491 | 1846068 | 2402778 | 1607663 | 1855388 | 3886501 | 4774657 |
| 13 | మహబూబ్ నగర్ | 383283 | 362024 | 386926 | 443589 | 1643632 | 1625801 | 2413841 | 2431414 |
| 14 | మంచిర్యాల్ | 546294 | 743770 | 298253 | 382435 | 786769 | 1097080 | 1631316 | 2223285 |
| 15 | మెదక్ | 561213 | 629145 | 450802 | 504357 | 2128873 | 2369216 | 3140888 | 3502718 |
| 16 | మేడ్చల్ | 14522 | 34370 | 967 | 2813 | 36958 | 70020 | 52447 | 107203 |
| 17 | ములుగు | 152988 | 311271 | 397237 | 715757 | 369024 | 856536 | 919249 | 1883564 |
| 18 | నాగర్ కర్నూల్ | 798826 | 882133 | 494788 | 548084 | 1515858 | 1777578 | 2809472 | 3207795 |
| 19 | నల్గొండ | 1071350 | 900265 | 1313647 | 1240027 | 3258207 | 2827664 | 5643204 | 4967956 |
| 20 | నారాయణపేట | 275748 | 250356 | 102685 | 116730 | 1295469 | 1342973 | 1673902 | 1710059 |
| 21 | నిర్మల్ | 850114 | 884834 | 933417 | 800251 | 2392392 | 2597620 | 4175923 | 4282705 |
| 22 | నిజామాబాద్ | 817400 | 1132614 | 671947 | 912893 | 2228585 | 3244250 | 3717932 | 5289757 |
| 23 | పెద్దపల్లి | 324991 | 427185 | 64761 | 70709 | 1082983 | 1468979 | 1472735 | 1966873 |
| 24 | రాజన్న సిరిసిల్ల | 350779 | 503309 | 161421 | 243789 | 794866 | 1191543 | 1307066 | 1938641 |
| 25 | రంగారెడ్డి | 616162 | 727742 | 246172 | 332629 | 989811 | 1290261 | 1852145 | 2350632 |
| 26 | సంగారెడ్డి | 1535022 | 1342699 | 644354 | 620152 | 2409480 | 2049215 | 4588856 | 4012066 |
| 27 | సిద్దిపేట | 559519 | 949582 | 126390 | 178347 | 1896410 | 3175925 | 2582319 | 4303854 |
| 28 | సూర్యాపేట | 901583 | 1100947 | 953993 | 1325721 | 2753003 | 3410617 | 4608579 | 5837285 |
| 29 | వికారాబాద్ | 1328620 | 1430488 | 536181 | 578092 | 2547927 | 2756505 | 4412728 | 4765085 |
| 30 | వనపర్తి | 339609 | 369372 | 220945 | 271301 | 1585647 | 1732211 | 2146201 | 2372884 |
| 31 | వరంగల్ | 234803 | 348599 | 319470 | 611349 | 791723 | 1249413 | 1345996 | 2209361 |
| 32 | యాదాద్రి భువనగిరి | 427463 | 529996 | 240390 | 299995 | 1332626 | 1649980 | 2000479 | 2479971 |

అనుబంధం 2:

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | ఆర్థిక సంవత్సరం 23-24 | | | |
|---|---|---|---|---|---|
| | | తొలగించబడిన కుటుంబాలు (ఏప్రిల్ - సెప్టెంబర్) | తొలగించబడిన కార్మికులు (ఏప్రిల్ - సెప్టెంబర్) | జోడించిన కుటుంబాలు (ఏప్రిల్ - సెప్టెంబర్) | జోడించిన కార్మికులు (ఏప్రిల్ - సెప్టెంబర్) |
| 1 | ఆదిలాబాద్ | 792 | 3064 | 2399 | 6510 |
| 2 | భద్రాద్రి కొత్తగూడెం | 848 | 4224 | 1964 | 5327 |
| 3 | హనుమకొండ | 1120 | 3191 | 799 | 2655 |
| 4 | జగిత్యాల | 1167 | 3107 | 2115 | 4884 |
| 5 | జనగాం | 702 | 3094 | 981 | 2393 |
| 6 | జయశంకర్ భూపాలపల్లి | 349 | 1942 | 1393 | 4217 |
| 7 | జోగులాంబ గద్వాల్ | 424 | 3154 | 700 | 2771 |
| 8 | కామారెడ్డి | 1267 | 4479 | 1377 | 4405 |
| 9 | కరీంనగర్ | 803 | 2506 | 915 | 1991 |
| 10 | ఖమ్మం | 551 | 3366 | 1764 | 5322 |
| 11 | కుమ్రం భీమ్ (ఆసిఫాబాద్) | 548 | 2132 | 981 | 2499 |
| 12 | మహబూబాబాద్ | 1513 | 6486 | 3063 | 9782 |
| 13 | మహబూబ్ నగర్ | 834 | 1926 | 1960 | 4120 |
| 14 | మంచిరియల్ | 447 | 1694 | 827 | 2241 |
| 15 | మెదక్ | 549 | 1897 | 1724 | 5292 |
| 16 | మేడ్చల్ | 27 | 28 | 156 | 169 |
| 17 | ములుగు | 1767 | 7802 | 487 | 1706 |
| 18 | నాగర్ కర్నూల్ | 1256 | 4808 | 3513 | 8222 |
| 19 | నల్గొండ | 1199 | 6414 | 2015 | 7861 |
| 20 | నారాయణపేట | 591 | 1718 | 1115 | 2770 |
| 21 | నిర్మల్ | 1596 | 5666 | 3084 | 8550 |
| 22 | నిజామాబాద్ | 1242 | 5154 | 1619 | 4358 |
| 23 | పెద్దపల్లి | 175 | 1012 | 619 | 1717 |
| 24 | రాజన్న సిరిసిల్ల | 147 | 620 | 838 | 2055 |
| 25 | రంగారెడ్డి | 1309 | 3209 | 1270 | 2328 |
| 26 | సంగారెడ్డి | 5100 | 12166 | 2501 | 5854 |
| 27 | సిద్దిపేట | 671 | 2172 | 894 | 2885 |
| 28 | సూర్యాపేట | 2679 | 11813 | 2047 | 7907 |
| 29 | వికారాబాద్ | 483 | 2403 | 1649 | 5701 |
| 30 | వనపర్తి | 1455 | 5551 | 1271 | 3618 |
| 31 | వరంగల్ | 633 | 2602 | 573 | 1884 |
| 32 | యాదాద్రి భువనగిరి | 235 | 881 | 1403 | 2493 |



# లిబ్‌టెక్ గురించి

మేము భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి ఆసక్తి ఉన్న ఇంజనీర్లు, సామాజిక కార్యకర్తలు, సామాజిక శాస్త్రవేత్తల బృందం. మేము గత 9 సంవత్సరాలుగా దేశంలో పలు రాష్ట్రాలలో పనిచేస్తున్నాం. మా పని, మేము రూపొందించిన నివేదికల వివరాలు www.libtech.in ను సందర్శించండి.

నివేదిక రూపొందించిన వారు:
చక్రధర్ బుద్ధ | దివాకర్ మంత్రి

@LibtechIndia
@libtechindia
LibTech.in
EMAIL: CONTACTUS@LIBTECH.IN | +91 92465 22344